

భూపాలపల్లిలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఓటు హక్కును వినియోగించుకుంటున్న అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి



కాటారంలో ఓటర్లకు నమస్కరిస్తున్న మంథని నియోజకవర్గ అభ్యర్థి పుట్ట మధు




ములుగులో ఐ వోట్ ఫర్ ష్యూర్ అని చూపిస్తున్న ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి

# ఓటేసిన ప్రముఖులు

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బీఆర్‌ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి భూపాలపల్లిలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి భూపాలపల్లిలోని తేజస్విని జూనియర్ కళాశాలలో, గొర్లవీడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, పట్టణంలోని 79వ పోలింగ్ కేంద్రంలో కలెక్టర్ భవేశ్‌మిశ్రా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి, జిల్లా కేంద్రంలోని గర్ల్స్ హైస్కూల్లో కలెక్టర్ ఇలా త్రిపాఠి, శాయంపేట మండలం గోవిందపూర్‌లో బీఆర్‌ఎస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, ఏటూరునాగారంలో ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు ఓటు హక్కును వినియోగించుకున్నారు. – 'నమస్తే' నెట్‌వర్క్



భూపాలపల్లి 79వ పోలింగ్ కేంద్రంలో క్యూలో నిల్చున్న కలెక్టర్ భవేశ్‌మిశ్రా



శాయంపేట మండలం గోవిందాపూర్‌లో ఓటు వేసిన అనంతరం సిరా చుక్కను చూపిస్తున్న బీఆర్‌ఎస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి



భూపాలపల్లి తేజస్విని జూనియర్ కళాశాలలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న ఎమ్మెల్సీ మధుసూదనాచారి



జంగేడులో ఓటర్లతో మాట్లాడుతున్న ఎస్పీ కిరణ్‌ఖారే



ఏటూరునాగారం పోలింగ్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ గౌష్‌ఆలం, ఏఎస్పీలు



ఏటూరునాగారంలో ఓటు హక్కు వినియోగించుకున్న బీఆర్‌ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు



కాటారం మండలంలో క్యూలో నిల్చున్న భూపాలపల్లి జడ్పీ చైర్‌పర్సన్ శ్రీహర్షిణి



గొర్లవీడులో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవారెడ్డి



ములుగు జిల్లా కేంద్రంలో క్యూలో నిల్చున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి